అభివృద్ధిని చూసి ఆదరించాలి

కరకగూడెం :దేవరనాగారంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, పినపాక : జానంపేటలో రేగా గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కరకగూడెం, అక్టోబర్ 22 : బీఆర్ఎస్ పార్టీ 10 ఏండ్లుగా చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఆదరించాలని పార్టీ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య అన్నారు. మండలంలోని దేవరనాగారం, పాపాయిగూడెం, వెంకటాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ 10 ఏండ్లలో అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు చూపించారని వివరించారు. అలాగే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీను, సర్వేశ్, చంటి, ప్రవీణ్, మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

పినపాక , అక్టోబర్ 22 : పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపును కాంక్షిస్తూ మండలంలోని జానంపేట 56వ బూత్ ఇన్‌ఛార్జ్, ఆత్మచైర్మన్ పొనుగోటి భద్రయ్య ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి రేగా కాంతారావును గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కామేశ్వర రావు, జానంపేట సర్పంచ్ మహేశ్, శివ, మురళి, రాము, ప్రభాకర్, రామకృష్ణ, విజయ్ పాల్గొన్నారు.

మణుగూరు టౌన్ : ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

మణుగూరు టౌన్, అక్టోబర్ 22: కూనవరం పంచాయతీలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వల్లభనేని రమణ, మడి వీరన్న బాబు, ఉప్పుతల రామారావు, రఘు, నాగేశ్వరావు, వెంకన్న, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి నిదర్శనం 'బతుకమ్మ'

కరకగూడెంలో..

ఆళ్లపల్లిలో..

గుండాలలో..

- ఊరూరా పూల సింగిడి
- ఉత్సాహంగా ఆడిపాడిన మహిళలు
- ఏర్పాటు చేసిన అధికారులు

అశ్వాపురంలో..

కరకగూడెం, అక్టోబర్ 22 : ఆదివారం గ్రామాల్లో ఘనంగా సద్దుల బతుకమ్మల వేడుకలు వైభవంగా జరిగాయి. గ్రామాల్లోని మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు.ఉత్సాహంగా బతుకమ్మ గద్దెల వద్ద ఆడిపాడారు.ఆడబిడ్డలు బతుకమ్మను పేర్చి, పసుపు గౌరవ్మను పూజించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బూర్గంపహాడ్, అక్టోబర్ 22: బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని గౌతమీపురం ఏరియా 13వ వార్డులో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామ మహిళలు ఆదివారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలతో కలిసి ఆడిపాడి సందడి చేశారు. అనంతరం బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గాదె నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండాల,అక్టోబర్ 22 : పూల పండుగ చివరి రోజు ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆకర్షణీయంగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఘాట్ వద్దకు చేరుకొని పాటలు పాడారు. అనంతరం సమీప వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేశారు.

ఆళ్లపల్లి,అక్టోబరు 22 : తెలంగాణ సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగని ఎంపీపీ కొంద్రు మంజుభార్గవి అన్నారు.ఆదివారం సద్దుల బతుకమ్మ సంబురాల్లో ఆమె పాల్గొని మహిళలతో బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో మహిళ సర్పంచ్‌లు గొగ్గెల ప్రేమకళ, వూకె ఈశ్వరి, గలిగె సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం, అక్టోబర్ 22: మండల వ్యాప్తంగా ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పాలకవర్గం ఏర్పాటు చేసిన ప్రాంగణాల వద్దకు బతుకమ్మలతో పాల్గొని బతుకమ్మ పాటలకు ఆడిపాడి నృత్యాలు కోలాటాలు ఆడుతూ అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మణుగూరు టౌన్, అక్టోబర్ 22: మణుగూరులోని రాజు పేట, ఆదర్శనగర్, సుందరయ్య నగర్, అశోక్‌నగర్, రాజీవ్ గాంధీనగర్ లతో పాటు అనేక ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. చిన్న పిల్లలు , మహిళలు బతుకమ్మలతో పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సారపాక, అక్టోబర్ 22: భద్రాచలంలోని లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలకు చెందిన 1984-85 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల తర్వాత తామంతా ఒకచోట కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. గత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటే ఆ మధుర అనుభూతులే వేరు అని అన్నారు. నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్వాతి, ఎం.కిరణ్, ఎన్.శ్రీను, దీపక్ పాండే, రాంమోహన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

బాధిత కుటుంబానికి రేగా పరామర్శ

నివాళి అర్పిస్తున్న రేగా కాంతారావు, నాయకులు

అశ్వాపురం, అక్టోబర్ 22: సీతారాంపురం గ్రామానికి చెందిన పిట్ట గోపాలరెడ్డి (80) అనే వ్యక్తి ఆదివారం మరణించారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదివారం వారి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జడ్పీటీసీ సూదరెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, కోడి అమరేందర్, సీనియర్ నాయకులు జాలె రామకృష్ణారెడ్డి, సూదిరెడ్డి గోపిరెడ్డి తదితరులు ఉన్నారు.

కరకగూడెం, అక్టోబర్ 22 : శ్రీరంగాపురం గ్రామానికి చెందిన యెట్టి భానుశంకర్ (30) ఇటీవల మృతి చెందాడు. ఆదివారం నిర్వహించిన దశదిన కర్మలకు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు హాజరై మృతుని చిత్రపటంవద్ద నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఈవీంలు భద్రపరిచిన అధికారులు

మణుగూరు టౌన్, అక్టోబర్ 22: జడ్పీహై స్కూల్ లో ఆదివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ ఈవీంలు, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాడ్లలను భద్రపరిచారు. మణుగూరులోని పలు రాజకీయ పార్టీల అధ్వర్యంలో 301 బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, 337 వీవీ ప్యాడ్లను పార్టీ నాయకుల సమక్షంలో వాటికి సీల్ వేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాఘవరెడ్డి, పలు పార్టీల నాయకులు పోశం నర్సింహరావు, రమేశ్, గురిజాల గోపి, జంగం మోహనరావు, ఆర్ ఐ లీలావతి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్‌లో డేగా11 జట్టు విజయం

బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

బూర్గంపహాడ్, అక్టోబర్ 22: మండలంలోని మోరంపల్లి బంజర్ క్రికెట్ పోటీలు ఓల్డ్ స్ట్రీట్ బాయ్స్ వర్సెస్ డేగా 11 జట్ల మధ్య ఆదివారం జరిగాయి. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఓల్డ్ స్ట్రీట్ బాయ్స్ 8.0 ఓవర్లలో 46 పరుగులు, 3 వికెట్లు కోల్పోయింది. తర్వాత బ్యాటింగ్ పట్టిన డేగా 11 టీమ్ 6.0 ఓవర్లకే 48 పరుగులు చేసి 5 వికెట్లు తేడాతో గెలిచింది. డేగా11 టీమ్‌లో పెద్దిరాజు బౌలింగ్‌లో 1.0 ఓవర్‌కి 7 పరుగులు ఇచ్చి 3 వికెట్కుల తీసుకొని సురేష్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు అంజనేయరెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్, లక్ష్మీ రెడ్డి, భాను, శ్రావణ్, వెంకటరమణారెడ్డి, శ్రీను, వాసు, ఆనంద్, మహేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యాకుసుమానికి 'నేస్తం' ఆర్థిక సాయం

బూర్గంపహాడ్, అక్టోబర్ 22: మోరంపల్లిబంజర గ్రామానికి చెందిన 'నేస్తం' వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు అదే గ్రామానికి చెందిన శనగ జ్వలితకు ఉన్నత చదువుల నిమిత్తం ఆదివారం రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు పదవ తరగతిలో 9.5 జీపీఏ, ఇంటర్‌లో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించి ప్రస్తుతం కొత్తగూడెం సింగరేణి మహిళా కళాశాలలో బీకాం (సీఏ) చదువుతోంది. కార్యక్రమంలోట్రస్టు బాధ్యులు చింతా అంకిరెడ్డి, ఇండ్ల వెంకట రాజేశ్, కైపు మహేశ్వర్‌రెడ్డి, కామిరెడ్డి వెంకటరామిరెడ్డి, సంకా సురేశ్, బత్తుల రామకొండారెడ్డి, డి.బాలనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.